విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ఉప ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలిపిన విలేఖర్లు

విశాలాంధ్ర-వి మాడుగుల : రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా పంచాయతీరాజ్, గ్రామీణ శాఖ అభివృద్ధి మంత్రిగా మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు ప్రమాణ స్వీకారం చేసి నేటికీ ఏడాది పూర్తి అయిన సందర్భంగా మాడుగుల మండల విలేకరులు ఆయనకు మంగళవారం తారువ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మాడుగుల మండలంలో నూతనంగా ఏర్పడిన మన మాడుగుల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ను మంత్రికి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ముత్యాల నాయుడు మాట్లాడుతూ తమ సహాయ సహకారాలను యూనియన్ కు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఎం రాజా బాబు, కొండ్రు జాను, శాంతో అప్పలరాజు ,సతీష్ ,మణికంత ,మస్తాన్ ,మహేష్ ,కొండబాబు, శ్రీనివాసమూర్తి తదితరులు

జి20 సన్నాహక పనుల అక్రమాలపై న్యాయ విచారణ జరిపించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి పైడిరాజు

విశాలాంధ్ర-విశాఖ : జి 20 సన్నాహక సదస్సు సందర్భంగా జీవీఎంసి చేపట్టిన వివిధ రకాల అభివృద్ధి పనులలో జరిగిన భారీ అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ జరిపి, వాస్తవాలను విశాఖ నగర ప్రజానీకానికి తెలియజేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు డిమాండ్ చేశారు. జి 20 సన్నాహక సదస్సు సందర్భంగా జీవిఎంసి చేపట్టిన అభివృద్ధి పనుల్లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ విశాఖ జిల్లా సమితి జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖలో మార్చి 28 నుండి 31 వరకు జరిగిన జి 20 దేశాల సన్నాహక సదస్సు సందర్భంగా జీవీఎంసీ సుమారు రూ. 160 కోట్ల విలువైన అనేక అభివృద్ధి పనులు చేపట్టిందని అన్నారు. అందులో అనేక అక్రమాలు జరిగాయని విమర్శించారు. వాస్తవానికి ఈ సదస్సు నిర్వహణ భాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వ్యయాన్ని భరించాలని తెలిపారు. దీనికి జీవీఎంసీ డబ్బులు ఖర్చు చేసారని, అది కూడా వాస్తవిక ఖర్చు కాదని, కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని వృధా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి జీవీఎంసీ 115.71 కోట్లు ఖర్చు చేస్తే కేవలం 80 కోట్ల రూపాయల పనులే చేశామని స్వయానా మేయర్ ప్రకటించడం చూస్తే చేసిన వాస్తవిక ఖర్చుపై మేయర్ కు అవగాహన లేదని స్పష్టమవుతోందన్నారు. పనులన్నీ నాసిరకంగానూ, నిరుపయోగంగానూ ఉన్నాయని, వాస్తవ విలువ కన్నా 300 నుండి 500 శాతం అధికంగా చూపి పెద్దఎత్తున ప్రజాధనాన్ని లూటీ చేసినట్లు స్పష్టమవుతోందని ఆరోపించారు. జీవీఎంసీ కౌన్సిల్ ఆమోదానికి పెట్టకుండా, పనులను నిబంధనలకు విరుద్ధంగా చిన్నవిగా విడగొట్టడం, టెండర్లు పిలవకుండా పనులు చేయించటం, ముందస్తు అనుమతుల పేర పనులు చేపట్టడం వంటి చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడినట్లు, తెలుస్తున్నదని అన్నారు. జీవీఎంసీ చేపట్టిన పనుల్లో జరిగిన అవినీతి అక్రమాలపై న్యాయవిచారణ జరిపించి, వాస్తవాలను వెల్లడించాలని, అక్రమాలకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిరసన లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ కె రెహమాన్, కె సత్యాంజనేయ, జి రాంబాబు, పి చంద్రశేఖర్, సి ఎస్ క్షేత్రపాల్, ఎం మన్మధరావు, పడాల గోవిందు, వై రాంబాబు, ఎ ఆదినారాయణ, ఎం శ్రీనివాసరావు, యు నాగరాజు, జి జయ, పైల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పూలే స్ఫూర్తితో అసమానతలు రూపుమాపుదాం

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి : మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శాలను ఆచ రిస్తూ సమాజంలో మిగిలి ఉన్న అసమానతలను రూపుమాపేందుకు అందరూ కృషిచేయాలని కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక గుండాల వద్ద గల జీవీఎంసీ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే 197వ జయంతోత్సవా లకు ఆయన అధ్యక్షత వహించారు. ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి, కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. వంద సంవత్సరాల క్రితమే సమాజం ప్రగతి పదంలో పయనించాలంటే బాలికలకు విద్య అవసరమని గుర్తించి పూలే మహిళలకు పాఠశాల ప్రారంభించారని చెప్పారు. అట్టడుగు వర్గాల వారిలో చైతన్యం తీసుకువచ్చి సమాన హక్కుల కోసం పోరాడారని తెలిపారు. ఎంపీ డాక్టర్ బి.వి. సత్యవతి మాట్లాడుతూ. మహాత్మా పూలే సమ సమాజ స్థాపనకు కృషిచేసిన మహనీయుడని వారి అడుగుజాడల్లో మనమంతా నడవాలన్నారు. పూలేని గూర్చి అద్భుతమైన ప్రసంగం చేసిన హరదీపిక, జ్యోత్స్న లను కలెక్టర్ ఎంపీ అభినందించారు. విద్యార్థి వేసిన పూలే వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ బి.వరాహ సత్యవతి, గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి పి. వెంకటరమణ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి కే. రాజేశ్వరి, తెలుకల కార్పొరేషన్ డైరెక్టర్ జగదీష్ కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పూలే సేవలు చిరస్మరణీయం : మేయర్, కమిషనర్, జెసి

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : బడుగు బలహీన వర్గాల అభ్యుదయానికి మహాత్మ జ్యోతిరావు పులే సేవలు చిరస్మరణీయమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 196వ జయంతి సందర్భంగా గ్రీన్ పార్క్ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి జీవీఎంసీ కమిషనర్ పి రాజబాబు, విశాఖ జాయింట్ కలెక్టర్ విశ్వనాథం, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యుదయానికి మాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులు నిర్విరామ కృషి ఫలితమే నేటి బడుగు జీవుల అభివృద్ధిని కొనియాడారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ పి రాజబాబు మాట్లాడుతూ గతంలో కుల రాకాసిలో విద్యకు నోచుకునే కుటుంబాలు అధికం గా ఉండేవని, చదువుతోనే మార్పు సాధ్యమని భావించి బడుగు బలహీన వర్గాలు తో పాటు స్త్రీ విద్యకు వారి సంక్షేమానికి బీజం నాటారన్నారు. అటువంటి మహోన్నతమైన వ్యక్తి జ్యోతిరావు పూలే ఈ పుడమి ఉన్నంతవరకు చిరస్మరనియలేనన్నారు. జేసీ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయసాధనకై అందరం శ్రమిద్దామని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కన్వీనర్ పితాని ప్రసాద్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ సభ్యులు పక్కి దివాకర్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మావతి, సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి, జోనల్ కమిషనర్ శివప్రసాద్, సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీదేవి, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భీమిలి: సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు సంఘ సేవకుడైన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు పార్టీ క్యాంప్ ఆఫీస్ నందు భీమిలి జీవీఎంసీ 3వ వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు కోండ్రు రామనూరప్పుడు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు మాట్లాడుతూ పూలే అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్ తమ్మిన రామ లక్ష్మణ్, భీమిలి 3వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీ నూకాలమ్మ వారి ట్రస్ట్ బోర్డు చైర్మన్ వాసుపల్లి కొండబాబు, వార్డ్ ప్రధాన కార్యదర్శులు పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, ఎర్నింటి అచ్చిబాబు, మాజీ కౌన్సిలర్లు కదిరి ఎల్లాజీ, మైలపల్లి లక్ష్మణరావు, వాసుపల్లి ఎల్లాజీరావు,ఎస్సీ సెల్ అధ్యక్షులు అనపర్తి సూర్యప్రకాష్, రాంభుక్త ప్రభాకర్ నాయుడు , డింగి దుర్గారెడ్డి, ఎచ్చెర్ల హరి, ప్రగడ చంటి, బోని శ్రీను, పీతల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతీరావు పూలే స్ఫూర్తితో జగన్ పాలన

వైసీపీ నగర అధికార ప్రతినిధి యతిరాజుల.

పెందుర్తి: మహిళలకు చదువు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అవిరళ కృషి చేసిన మహాత్మ జ్యోతీరావు పూలే స్ఫూర్తితోనే ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డి పాలన సాగిస్తున్నారని వైసీపీ నగర అధికార ప్రతినిధి, నాయుడు తోట హెల్పింగ్ హేండ్స్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు యతి రాజుల నాగేశ్వరరావు స్పష్టం చేసారు. పూలే 196వ జయంతి సందర్భంగా జీవీఎంసీ 94 వార్డు, అప్పలనర్షయ్య కాలనీలో గల హెల్పింగ్ హేండ్స్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాడు పూలే, నేడు జీఎం జగన్మో హనరెడ్డిలదీ అని పేర్కొన్నారు. జగన్ పాలన మరికొంత కాలం కొనసాగితే పేదరికం పూర్తిగా తొలగి పోతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్టీయుసీ నాయుకులు గోవాంద్ పట్నాయక్, హెల్పింగ్ హేండ్స్ కార్యదర్శి కంచిపాటి జగదీశ్, సభ్యులు వంకా అప్పారావు, కూన రామరాజు, రాంబాబు పట్నాయక్, వరలక్ష్మీ, ఎస్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డి. ఫారం పట్టా భూములను పక్కాగా నమోదు చేయండి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-అల్లూరి జిల్లా : డి. ఫారం పట్టా భూములను పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో పాడేరు నియోజక వర్గం పరిధిలోని 5 మండలాల తాహశీల్దారులకు , వి ఆర్ ఓలకు డి. ఫారం భూముల గుర్తింపు , రికార్డులు నిర్వహణపై ఒక రోజు శిక్షణా కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములకు, పట్టా భూములకు ప్రత్యేకంగా ల్యాండ్ పార్సిల్ మ్యాప్‌లు (ఎల్.పి.ఎం) తయారు చేయాలని స్పష్టంచేసారు. పట్టా భూములు, ఎస్సైన్‌మెంట్ భూములు రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. భూముల రికార్డుల సక్రమంగా నిర్వహించి పూర్తి వివరాలను వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయాలని చెప్పారు.

భూ పట్టాలకై గిరిజన రైతులు వి ఆర్ ఓలను, తాహశీల్దారులను సంప్రదించాలి

జగనన్న శాశ్వత భూ హక్కు భూరక్ష పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రీ సర్వే లక్షాలను సకాలంలో పూర్తిచేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. రైతులకు డి ఫారం పట్టాలు పంపిణీకి రెవెన్యూ అధికారులు సన్నద్ధం కావాలని స్పష్టం చేసారు . ఇప్పటికే ఎస్సైన్‌మెంట్ కమిటీ ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్సైన్‌మెంట్ కమిటీ వేసే ప్రశ్నలకు తాహశీల్దారులు సమాధానాలు చెప్పవలసి ఉంటుందన్నారు. గిరిజన రైతులు డి ఫారం పట్టాల కోసం వి ఆర్ ఓలను, తాహశీల్దారులను సంప్రదించాలని సూచించారు. గిరిజన రైతులకు మాత్రమే డి ఫారం పట్టాలు అందించడానికి భూములు గుర్తించాలన్నారు. డి ఫారం పట్టా భూములు వెబ్ ల్యాండ్‌లో నమోదు చేస్తే రైతు భరోసా, పంటల రాయితీలు పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. రీ సర్వేలో సబ్ డివిజన్ పెండింగ్ ఉండకూడదన్నారు. వచ్చే నెల 10 వతేదీ నాటికి మ్యుటేషన్ పూర్తి చేయాలని సూచించారు. ఫారం 7 పత్రాలను ఎంపిడి ఓల నుండి సేకరించి వచ్చే 10 రోజుల్లో స్థానిక ప్రజా ప్రతి నిధులతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్ వి. అభిషేక్, డి ఆర్ ఓ పి. అంబేద్కర్, ల్యాండ్ సర్వే సహాయ సంచాలకులు వై. మోహన రావు, సర్వే ఇన్‌స్పెక్టర్ ఎస్.నాగేశ్వరరావు, మండలాలు తహసీల్దార్లు వీఆర్వోలు పాల్గొన్నారు.

మావో ప్రభావిత ప్రాంతంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్, వాలీబాల్ టోర్నీ

విశాలాంధ్ర-పెదబయలు: అల్లూరి జిల్లా పెదబయలు మండల పోలీస్ స్టేషన్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో నిర్వహించి సీఐ ఏ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన ఇంజరి గ్రామంలో మెగా వైద్య శిబిరం చేస్తున్నామన్నారు. ఈ మెడికల్ క్యాంపుకు వైద్య నిపుణులు మెడికేర్ ఆస్పత్రి సిబ్బంది స్పెషలిస్ట్ వైద్యులు,1 జనరల్ ఫిజీషియన్ 2 గైనికల్ స్పెషలిస్ట్,3చిన్నపిల్లల వైద్యులు, ఆర్థోపెడిక్ (కీళ్ల నొప్పులు) వైద్యాన్నిపుణులు హాజరుకానున్నారన్నారు. ఈ మెడికల్ క్యాంప్ లో వచ్చే వారికి ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు,ఈ నేపథ్యంలో సీఆర్పీఎఫ్ 198 బెటాలియన్ ఆధ్వర్యంలో మందులు దోమతెరలు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను మెరుగైన వైద్యం కొరకు కే జి ఎస్ ఆస్పత్రికి తరలిస్తామని చెప్పారు, గిరిజన యువకులకు ఆటలలో రాణించుట మారు మూల గిరిజన యువకులకు ఆటల్లో రాణించుట కొరకై వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ దిగువున ఆరు పంచాయితీల 50 టీములు ఇంజరి,జామి గూడా,గిన్నెలకోట, బొంగరం, లింగేటి,జి మాడుగుల మండలం నుంచి బోయితీలి, 6 పంచాయతీల ఈ యువకులు టోర్నమెంట్లో పాల్గొంటున్నారని సీఐ సత్యనారాయణ తెలిపారు వాలీబాల్ టోర్నమెంట్లో ప్రతిభను ఘనపరిచిన మొదటి బహుమతి, 25000 రూపాయలు ద్వితీయ బహుమతి15000, తృతీయ బహుమతి10000 వేల రూపాయలు బహుకరిస్తున్నట్లు తెలిపారు,అదే కాకుండా ఈ టోర్నమెంట్ లో పాల్గొనే టీం యువకులకు వాలీబాల్ కిట్లు మరియు ప్రతి ప్లేయర్ కి టీ షర్టులని అందిస్తున్నామని తెలిపార. కార్యక్రమంలో స్థానిక ఎస్సై పులి మనోజ్ కుమార్ పోలీస్ శాఖ వారు పాల్గొన్నారు

పసుపు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పోటిక సత్యనారాయణ

విశాలాంధ్ర-పాడేరు : పసుపు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోటిక సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ :రైతులకు గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల పాలవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.పసుపు కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని క్వింటా పసుపును 15,000/- రూ లకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. క్వింటా పసుపు ధర సరుకు 4,100 నుండి 5,500/- లోపు మాత్రమే కొనుగోలు జరుగుతుందని ఈ నేపథ్యంలో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.ఎకరానికి కౌలుతో పాటు 1,50,000/- నుండి రూ. 1,80,000- లవరకు పెట్టుబడి అవుతుందని వచ్చిన దిగుబడిని మార్కెట్ లో లభిస్తున్న ధర బట్టి చూస్తే ఎకరానికి లక్ష నుండి ఎనభై వేల వరకు నష్టపోతున్నారని అన్నారు. మద్దతు ధరల ప్రకారం పసుపు కొనుగోళ్ళు వెంటనే ప్రారంభించాలని ప్రస్తుత ఉత్పత్తి ఖర్చుల ప్రకారం స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం కింటా రు.15,000/- లమద్దతు ధర ప్రకటించి కొనుగో చేయాలని డిమాండ్ చేశారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన కళ్ళాలలో వున్న పసుపు తడిసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50,000/-ల నష్టపరిహారం చెల్లించాలని అన్నారు.గ్రేడింగ్ చేసుకునేందుకు వీలుగా రైతులకు అవసరమైన టార్పాలిన్ పట్టాలను 50% సబ్సిడీపై రైతులకు ఇవ్వాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం దిగుమతులపై ఆంక్షలు విధించి ఎగుమతులను ప్రోత్సహించేలా రాష్ట్రప్రభుతం కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవాలని అన్నారు.పసుపు అధికంగా పండే ప్రాంతాలలో పసుపు ఆధారిత పాలసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కే సింహాచలం కూడ రాధాకృష్ణ. డి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే

సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. అనకాపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలేపల్లి మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాల నిర్మూలనకు, మద్యపానం, ధూమపానానికి వ్యతిరేకంగా మహిళలు విద్యావంతులు కావాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని జ్యోతిరావు పూలే గుర్తించారని అన్నారు. బాలికలకు, మహిళలకు విద్యను బోధించడానికి ఎవ్వరు ముందుకు రాకపోవడంతో తన భార్య సావిత్రిబాయి పూలేను విద్యావంతురాలను చేసి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, రాజాన దొరబాబు, విద్యార్థి సంఘం నాయకులు ఫణీంద్ర, స్థానిక నాయకులు కోరుబిల్లి శంకర్రావు, విత్తనాలు పోతురాజు, నరాలశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోటపాడు: సామాజిక సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ బంగారి వెంకటేశ్వరరావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహిళా విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన జ్యోతిరావు పూలే సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది త తదితరులు పాల్గొన్నారు.

పరవాడ: పరవాడలో మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి వేడుకలను సీఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా జ్యోతీరావు పూలే చిత్ర పటానికి సీఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గనిశెట్టి జ్యోతీరావుపూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుందరపు శ్రీనివాసరావు, బలిరెడ్డి సూరిఅప్పారావు, సుందరపు కృష్ణప్పారావు, మంగాల శ్రీను, పి.రాంబాబు, జగ్గప్పారావు, మేమంత్ తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా భీమిలి పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ 3వ డివిజన్ అధ్యక్షురాలు కంటుభుక్త సునీత అధ్యక్షతన, భీమిలి నియోజకవర్గ కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని మహాత్మా పూలే చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో 3వ డివిజన్ ప్రధాన కార్యదర్శి బూర అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు పోలుబోతు విజయ, బడే విజయ్ కుమార్ , కార్యదర్శి తీగల ప్రభాకర రావు, భీమిలి రూరల్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రేఖా కరుణా రావు, బిజెపి నాయకులు డి సూర్య నారాయణ, డొకర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే అని స్టీల్ ప్లాంట్ జనరల్ మేనేజర్ (వెల్ఫేర్)సిహెచ్ సంజీవరావు అన్నారు స్టీల్ ప్లాంట్ ఓబీసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉక్కు నగరము లోగల ఓబీసీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే 196వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాం ఇచ్చిన హక్కులను పరిరక్షించుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. బీసీల అభివృద్ధికి జ్యోతిరావు పూలే అమోఘమని ఆయన వివరించారు. జనరల్ మేనేజర్ (హెచ్.ఆర్.) శ్రీనివాసరావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజంలో జరిగిన అనేక రుగమతులపై పోరాటం చేశారని గుర్తు చేశారు ముందుగా కూర్మన్న పాలెం జంక్షన్లో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ అప్పారావు అధ్యక్షులు వహించగా గుర్తింపు యూనియన్ నాయకులు కె.ఎస్.ఎన్ రావు, స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వైటి దాస్, సంపూర్ణ, వైమస్తానప్ప, పరంధామయ్య, కామేశ్వరరావు, వెల్ల రామ్మోహన్ కుమార్,డి అప్పారావు, తోపాటు ఓబి సీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు జి.శ్రీనివాసరావు, ఉండవల్లి శ్రీనివాసరావు, కోయిలాడ శ్రీనివాసరావు, వై గోవిందా వంగపాడు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: బీ పశ్చిమ నియోజకవర్గంలో గల మల్కాపురం సిపిఐ గ్రామ మండలి కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి పరిష్కరించుకొని మంగళవారం ఆయన ఫోటోకి పశ్చిమ నియోజకవర్గ కార్యదర్శి సత్య ఆంజనేయ పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈరోజు ఆయన ఆశయాలు మరువలేనివి జ్యోతిరావు పూలే ప్రతి ఒక్కరికి చదువు ఉండాలి చదువుతోనే ఏదైనా సాధించగలమని ఆయన భార్యను దళితవాడల్లోకి పంపించి బడుగు బలహీన వర్గాల స్త్రీలకు చదువు నేర్పించిన ఉత్తమరాలు జ్యోతిరావు పూలే ఆయన బీసీ కులమునకు చెందిన వారైనా దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలపై అభిమానం చూపిన మహానుభావుడు ఆయన ఉద్యమాలు చేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని మాట్లాడినారు ఈ జయంతోత్సవంలో పాల్గొన్న సిపిఐ నాయకులు పశ్చిమ నియోజకవర్గం సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు మరియు భగ్గం సత్యానందరావు మరియు దీవెన గుడాల జయ మరియు బీవలసన్న డి కనకేశ్వరరావు నూకరాజు రంగేలా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సింహాచలం: గ్రేటర్ విశాఖ సింహాచలం, గోపాలపట్నం, ఎన్.ఎస్.టి.ఎల్ డైరెక్టర్ డాక్టర్. శ్రీనివాసరావు, తదితర ప్రాంతాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడకలు ఘనంగా జరిగాయి. ఆయా ప్రాంతాల్లో ప్రముఖులు, నాయకులు తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి పూలే చిత్ర పఠానికి పూల మాల వేసి నమస్కరించారు. కార్యక్రమానుద్దేశించి పలువురు ప్రసంగిస్తూ పూలే జాతి మరువని నేత అన్నారు. ఆయన రైతు కుటుంబం నుండి వచ్చి బలహీన వర్గాల అభ్యుదయానికి మాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులు నిర్వారామ కృషి ఫలితమే నేటి బడుగు జీవుల అభివృద్ధిని కొనియాడారు. కుల వివక్షలపై తిరుగుబాటు బావుట ఎగరవేసి భారతదేశ సమాజంలో నిఖిడీకృతమైన ఉన్న అజ్ఞానాన్ని పారద్రోలిన విజ్ఞాన జ్యోతి పులే అని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-ఆనందపురం : ఆనందపురం మండలం వెల్లంకి ఎన్ హెచ్ 16 రోడ్డు ఎర్నిమాంబ గుడి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఆనందపురం వైపు నుండి తగరపువలస వైపు వెళ్తున్న టాటా ఏసీ రోడ్ రిపేర్ చేస్తున్న కారణంగా మధ్యలో సిమెంట్ దిమ్మలు పెట్టి ఉన్నందున టాటా ఏసీ డ్రైవర్ పీతల మహేష్(38) స్పీడ్ గా నడిపి డివైడర్ దిమ్మను బలంగా ఢీకొన్నాడు. ఈ ఘటనలో డ్రైవర్ పీతల మహేష్ టాటా ఏసీ కిందపడి ప్రమాద స్థలంలోనే మృతిచెందాడు. క్యాబిన్ లో ఉన్న మరో ఇద్దరు వ్యక్తులకు చిన్నచిన్న గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం108లో ఎన్నారై హాస్పిటల్ కి తరలించారు. మృతుడు మహేష్ మారికవలసలో నివాసం ఉంటున్నాడు. మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వాసుపత్రి తరలించారు. కేసు నమోదు చేసి అనందపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు.

మట్టి తవ్వకాలపై ఇరిగేషన్ డీఈ విచారణ

విశాలాంధ్ర-యస్. రాయవరం :మండలంలోని సర్వసిద్ధి గ్రామం అక్రమ మట్టి తవ్వకాలు పై యలమంచిలి ఇరిగేషన్ శాఖ డిఈ సుజాత విచారణ చేపట్టారు. రెండు రోజుల క్రితం పేటసూదిపురం రెవెన్యూ పరిధిలోని మట్టి తవ్వకాలపై పత్రికల్లో కథనాలు వచ్చాయి. దీంతో డిఈ గ్రామంలో మట్టి తవ్వకాలు చేపట్టిన ప్రదేశంలో, ఇంటి స్థలాలు వద్ద పరిశీలించారు. అలాగే తవ్విన గట్టు గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో యస్. రాయవరం ఇరిగేషన్ ఎఈ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

స్వయం సహాయ సంఘాలకు చెక్కుల పంపిణీ



విశాలాంధ్ర-ముంచింగిపుట్టు : ముంచంగిపుట్టు మండల కేంద్రంలో 23 పంచాయితీల 374 స్వయం సహాయక సంఘాల అర్హులైన 3369 మంది అక్కాచెల్లెళ్లకు 63 లక్షల 14 వేల 464 రూపాయలు) ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర చెక్కుల రూపంలో స్వయం సహాయ సంఘాలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ, సుభద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అక్కచెల్లెళ్లకు బాసటగా నిలుస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలుచేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అరిసెలు సీతమ్మ, ఎంపీడీవో రమేష్, ఏటీఎం దేవా మంగ వైసీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున మండల సర్పంచ్ పోరం అధ్యక్షులు రమేష్ వైసిపి సీనియర్ నాయకులు కూడా మచ్చలింగం, గంపరాయి బాబురావు, సుందర్ రావు, తిరుపతి రావు, రాజారావు గ్రామ సచివాలయ కన్వీనర్, సన్యాసిరావు, వరలక్ష్మి, జనం తిరుపతి రావు పార్టీ కార్యకర్తలు మరియు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి నిర్విరామ కృషి

ఏపీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు

విశాలాంధ్ర-గాజువాక సిటీ : రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నిర్విరామంగా కృషి చేస్తోందని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం గాజువాక లోని ఒక హొటల్ లో జరిగిన గాజువాక యూనిట్ సర్వ సభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గాజువాక యూనిట్ గౌరవ అధ్యక్షుడు, నగర శాఖ ఉపాధ్యక్షుడు పితాని సూర్యప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర శాఖ అధ్యక్షుడు పి. నారాయణ్ ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తొలుత జర్నలిస్ట్ సంఘం నాయకుడు కోయిలాడ పరశురాం స్వాగతం పలికారు. పితాని సూర్యప్రసాద్ గాజువాక ప్రాంతంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇక్కడ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలపై వివరించారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, కార్యక్రమంలో వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, నగర అధ్యక్షుడు పి.నారాయణ్, యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ధవళేశ్వరపు రవికుమార్ మాట్లాడారు. యూనియన్ నేతలు ఆంజనేయులు, గంట్ల శ్రీనుబాబు, నారాయణ్ లను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. బ్రాడ్ కాస్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరరావు, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు జి. శ్రీనివాస్, గాజువాక ప్రాంత సీనియర్ జర్నలిస్టులు హాజరయ్యారు.

ముందస్తు అరెస్టులు అన్యాయం

విశాలాంధ్ర-పాయకరావుపేట: దళిత హక్కుల పోరాట సమితి చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపు నివ్వడంతో స్థానిక సిపిఐ మండల కార్యదర్శి వెలుగుల అర్జున్ రావు ను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వెలుగుల అర్జున్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా దళితుల పై దాడులు జరగలేదని ప్రభుత్వం ఒప్పుకుంటే, నా అరెస్టు లో తప్పులేదన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క దళితుడు బాగుపడినట్టు ఉంటే, నా అరెస్టు సక్రమమే అన్నారు. ప్రజాస్వామ్యంలో భావ ప్రకటనా, స్వేచ్ఛను హరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఉద్యమం తీవ్రతరం ఔతుంది అని హెచ్చరించారు.

ఎన్ఆర్‌పురం, వైఎస్ఆర్ పురంలలో జగన్ అన్న మా భవిష్యత్తు

విశాలాంధ్ర-అనంతగిరి : ఎన్ ఆర్ పురం పంచాయతీలో జగన్ అన్న మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఎంపీపీ శెట్టి నీలవేణి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతగిరి మండలంలోని ఎన్ ఆర్ పురం పంచాయతీలో ఎన్ ఆర్ పురం వైఎస్ఆర్ పురం తదితర గ్రామాల్లో మంగళవారం అనంతగిరి ఎంపీపీ నీలవేణి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొని గడపగడపకు వెళ్లి జగనన్న స్టిక్కర్లను గడపలకు అంటించారు. ఈ సందర్భంగా గిరిజన కుటుంబాలకు మూడున్నర ఏళ్ల కాలంలో జరిగిన మేలును వివరించారు కులమత బేధాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి చెందుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధర స్వామి కోఆప్షన్ సభ్యుడు షేక్ మదీనా వాలంటీర్లు గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

యాదవ్ హక్కుల పోరాట సమితి అనకాపల్లి జిల్లా,సమితి కోశాధికారిగా గంగు నాయుడు

విశాలాంధ్ర-కశింకోట: జాతీయ యాదవ్ హక్కుల పోరాట సమితి, అనకాపల్లి, జిల్లా,సమితి కోశాధికారిగా ఒమ్మి గంగు నాయుడు ను నియామకం జరిగింది. మంగళవారం అనకాపల్లి విజయ రెసిడెన్సి లో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు, రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వియ్యపు భూలోక నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుకుండు వీరేంద్ర యాదవ్‌చే మంగళవారం నియామక పత్రాన్ని గంగునాయుడు అందుకున్నారు. గంగు నాయుడు మాట్లాడుతూ తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి అందరిమన్నలను పొందుతానాన్ని చెప్పారు. కార్యక్రమంలో,యాదవ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి ఆధునీకరణ పనులు

విశాలాంధ్ర-పద్మనాభం: పద్మనాభం జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఆధునీకరణ మరియు పార్కు సుందరీకరణ పనులు మౌనంగా సాగుతున్నాయి . ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ కే రాంబాబు మాట్లాడు తూ సుమారు 3 లక్షల రూపాయల ఎంపీపీ నిధుల సహాయంతో అంబేద్కర్ విగ్రహము మరియు పార్కు ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఏప్రిల్ 14వ తారీఖున ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు వేగంగా చేస్తున్నామని అన్నారు.

దూరదర్శన్ విలేకరిపై దాడి

విశాలాంధ్ర-నర్సీపట్నం: అనకాపల్లి జిల్లా కేంద్రంలో దూరదర్శన్ టీవీ ఛానల్ విలేకరిగా పనిచేస్తున్న శ్రీనివాస్ పై జరిగిన దాడిని ఏపియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు సిహెచ్ బి ఎల్.స్వామి, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చింతల కిశోర్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఉదయం అనకాపల్లి జర్నలిస్టులు ఈ దాడి ఘటనను నిరశిస్తూ అనకాపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట బైటాయించారు. అనంతరం సిఐ మోహన్ రావుకు ఫిర్యాదు చేశారు. కొత్తూరు గ్రామ పంచాయతీలో జరుగుతున్న వ్యవహారాల పై కొన్ని ప్రధాన పత్రికల్లో వస్తున్న వార్తలు శ్రీనివాస్ రాయిస్తున్నాడనే అనుమానంతో భీశెట్టి జగన్ తన అనుచరులతో ఈ దాడికి పాల్పడ్డాడు. దాడికి పాల్పడిన జగన్, అతని అనుచరులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

బలహీన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి : బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ అంశంపై తెలంగాణ ముఖ్య మంత్రి కేసీఆర్ చేసిన ప్రకటన చూసైనా జగన్ రెడ్డిలో మార్పు రాదని అందుకే దేశంలో అతి బలహీనమైన ముఖ్యమంత్రిగా పేరు పొందుతున్నారని ముమ్మాటికి చేతకానితనానికి అర్థం పడుతుందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డికి పై విరుచుకుపడ్డారు. కేంద్రం ప్రతి పాదించిన విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిరసిస్తూ నెలలు తెరబడి ఉద్యోగులు కార్మికులు అన్ని రాజకీయ పక్షాలు పోరాటం చేస్తున్న జగన్ రెడ్డి లో చలనం లేదని వైసీపీ పార్టీ తరఫున 32 మంది పార్లమెంటు రాజ్యసభ సభ్యులుగా ఉన్నారని ఒకరోజు ఏ ఒక్క సభ్యుడు పార్లమెంట్ సమావేశంలో విశాఖపట్నం ఉక్కు ప్రైవేటీకరణ పై మాట్లాడలేదని కేంద్రాన్ని ప్రశ్నించలేదని నిజంగా విశాఖ ఉక్కు మీద కపట నాటకం ఆడుతున్న జగన్ రెడ్డి ఏనాడైనా అఖిలపక్ష పార్టీలతో సమావేశం అవడం గాని,ప్రధానమంత్రి తో సమాసం ఏర్పాటు చేయలేదని అనేకసార్లు ఢిల్లీ వెళ్లి మొక్కుబడిగా వినత పత్రాలు ఇవ్వడం తప్ప ఏనాడు పోరాటం చేయలేదని కేంద్రాన్ని నిలదీయలేదని ఆ దమ్ము ధైర్యము ముఖ్యమంత్రి కి లేదని ఆయనపై ఉన్న కేసులను నుండి కాపాడుకోవడం కోసమే ఢిల్లీ ప్రయాణం చేస్తున్నారని, తమ్ముడు అవినాష్ రెడ్డి ని కాపాడుకోవడం చేసిన ప్రయత్నం విశాఖ స్టీల్ ప్లాంట్ పై లేదని, వ్యక్తిగత ప్రయోజనాలకు ఇస్తున్న సమయం రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రయత్నాలు లేవని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఇప్పటికే పలుసార్లు కేసీఆర్ స్పందించారని తాజాగా ఉక్కు ప్రైవేటీకరణకు బిడ్డికు పిలిస్తే తెలంగాణ ప్రభుత్వం తరపున బిడ్డు వేస్తామని ఆ ఫ్యాక్టరీని కొనుగోలు చేసి ప్రభుత్వ రంగంలోనే ఉంచుతామని కెసిఆర్ ప్రకటించినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి స్పందించక పోవడం పాలు అనుమానాలుకు తావిస్తుందని విశాఖ ఉక్కు గురించి ప్రస్తావించకపోవడం క్షమించరాని నేరం అవుతుందని నాగ జగదీష్ అన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి జగన్నాటకము ఆపి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఢిల్లీ నగరానికి అన్ని రాజకీయ పక్షాలతో కమిటీని తీసుకువెళ్లి తన నిజాయితీని నిరూపించుకోవాలని నాగ జగదీష్ సవాల్ విసిరారు. డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ విశాఖ జిల్లా మంత్రిగా ఉన్న ఆంధ్రా కేఏ పాల్ అమర్నాథ్ విశాఖ ఉక్కు కర్మాగారం పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తే సిగ్గు పడకుండా ఆ రాష్ట్రం స్పందించ లేదని చెప్పడం అమర్ దిగజారుడుతనానికి నిదర్శనమని ఒకపక్క కేసీఆర్ మరో పక్క కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఒక రాష్ట్ర మంత్రిగా ఉన్న పరిశ్రమల మంత్రి సిగ్గుపడకుండా జుగుప్సాకరమైన ప్రకటనలు చేయడం ఉన్నది లేనట్లుగా లేనిది ఉన్నట్లుగా మాట్లాడడం అమర్నాథ్ నైజం అని ఇప్పటికైనా ఉత్తరాంధ్ర ప్రజల సమస్యలపై కళ్ళు తెరిచి వాస్తవాలు మాట్లాడితే ప్రజలు హర్షిస్తారని లేకపోతే ఇంటికి పంపడం ఖాయమని నారాయణ రావు నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కమిటీ సభ్యులు దొడ్డి జగదీశ్వరరావు సాలాపు నాయుడు డీ వి వి అప్పారావు మల్ల శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోయమాంబ పండగ

విశాలాంధ్ర-పరవాడ: దిబ్బల గొర్లివానిపాలెంలో బోయమాంబ అమ్మవారి పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు ప్రారంభించారు. భక్తులు అమ్మవారికి కానుకలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. పలువురు నాయకులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు ఉచితంగా ప్రసాదం వంపిణీ చేసారు. సాయంత్రం అమ్మవారి ఘటాలను గ్రామంలో ఊరేగించిన అనంతరం రాత్రికి అనుపోత్సవం నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర-మాకవరపాలెం: మాకవరపాలెం మండలంలోని చంద్రయ్య పాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరో యువకుడు మృతి చెందినట్లు మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. మాకవర పాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం లారీ బైక్ ఢీకొన్న సంఘటనలో చింతపల్లి మండలం కొమ్మంగి పంచాయతీ మల్లవరం గ్రామానికి చెందిన వంతల కిరణ్(22), చెల్లమ్మ(18) అపస్మారక స్థితికి చేరుకున్నారు. వీరిలో కిరణ్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

జగనన్న పరిపాలనలో అడుగడుగునా జననీరాజనాలు

వైకాపా అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-చింతపల్లి: రాష్ట్రం జగనన్న పరిపాలనలో అడుగడుగునా ప్రజలు తమకు నీరాజనాలు పలుకుతున్నారని, అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని వైకాపా అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని ఎర్రబొమ్మల పంచాయతీ లో సోమ, మంగళ వారాలలో జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా నమ్మకం అనే కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ లోతా పండయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మొదటి రోజైన సోమవారం ఆ పంచాయతీలోని బోయల గూడెం గ్రామంలో స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలతలతో కలసి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం సీతా రామ పురం, రోలంగి, గానుగుల, పెద్దూరు, కుదుపు సింగి గ్రామాలు, అదే క్రమంలో రెండో రోజున మంగళవారం తప్పల మామిడి, ఎర్రబంద, కొండవంచల, ఎర్ర బొమ్మల, పారికల, జంగం బుడ్డి, రౌతు పాయలు, సాడిక, మామిడి మానుగరువు తదితర గ్రామాల లో ఇంటింటికి వెళ్లి జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా నమ్మ కం అనే స్టిక్కర్లను గడపగడపకు అతికిస్తూ, ప్రతి కుటుంబానికి వైకాపా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపలో వివరించారు. వృద్ధులు పెన్షన్ కారణంగా గర్వంగా బతుకు తున్నామని చిరునవ్వులు చిందిస్తూ చెప్పడం వైకాపా ప్రభుత్వ పనితనానికి సాక్ష్యం అన్నారు. ఇదేవిధంగా అన్ని రంగాలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే మళ్ళీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని, అందుకు ప్రజలంతా తమ మద్దతును మరో మారు వైకాపా కు అందించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు, ఉప సర్పంచ్ సోమరాజు, అరకు పార్లమెంట్ కార్యదర్శి గునబాబు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, ఆ పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి, మండల కన్వీనర్ తిరుపతిరావు, పెద బరడ సర్పంచ్ సమిడి గోపాల్, ఎంపీటీసీ సభ్యుడు పొట్టిక లోవరాజు, లంబసింగి మాజీ సర్పంచ్ కొర్ర రఘునాథ్, నూకరాజు, ఈవోపీఆర్డి శ్రీనివాస్, ఎస్సై అరుణ్ కిరణ్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, వీఆర్వో సోమలింగం, వివిధ శాఖల అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పథకం ద్వారా మహిళల్లో ఆర్థిక పురోభివృద్ధి

ఎమ్మెల్యే ధనలక్ష్మి

విశాలాంధ్ర -దేవీపట్నం: వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా రుణాలు తీసుకున్న మహిళా సంఘ సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రంపచోడవరం శాసనసభ్యులు నాగులపల్లి ధనలక్ష్మి మహిళా సంఘ సభ్యులను కోరారు మంగళవారం రంపచోడవరం తాహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో వైయస్సార్ ఆసరా పథకం చెక్కులు పంపిణీ కార్యక్రమానికి రంపచోడవరం శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ రంపచోడవరం మండలం లోని 640 మహిళా సంఘాల గ్రూపులకు సంబంధించిన 5199 మంది మహిళా సంఘ సభ్యులకు రెండు కోట్ల 24 లక్షల 54 వేల రూపాయలు మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేసినట్టు ఆమె తెలిపారు. అనంతరం ఆసరా పథకం ద్వారా మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చినందుకుగాను ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమం లో మండల పరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి. జడ్పిటిసి పండా వెంకటలక్ష్మి. వైస్ ఎంపీపీలు కొమ్మిశెట్టి బాలకృష్ణ. పండ కుమారి. రంపచోడవరం సర్పంచ్ యం. బుజ్జయ్య. ఎంపీటీసీలు ఉలవల. లక్ష్మి. పురం వెంకటేశ్వర్లు దొర. సేక్ లాల్. దోకులూరి రత్నం రాజు. కారు కోడి. పోచమ్మ. జే. రామన్న దొర. దండంగి సింహాద్రి. బి శేఖర్. డి. రామారావు. విప్రసాద్. వంశి. ఎపిడి.ఏ శ్రీనివాసరావు. కాపార పురుతూ. రాపాక సుధీర్. ఎం తమన్న. ఎంపీడీవో ఎం.వి.ఆర్ కుమార్ బాబు. ఏపిఎం అప్పారావు. ఎంపీటీసీలు, సర్పంచ్ లు పాల్గొన్నారు.

టిడిపి లో యువత కు ప్రాధాన్యత

విశాలాంధ్ర - యస్.రాయ వరం :తెలుగు దేశం పార్టీలో యువత కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అనకాపల్లి జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనా యుడు అన్నారు. మండలంలో గుడివాడ గ్రామంలో మాజీ ఎస్. వెంకటరాజు అధ్యక్షతన పలు గ్రామాల టిడిపి యువ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. భవిష్యత్తులో టిడిపి యువతకు ప్రత్యేక స్థానం ఇస్తుందని వెల్లడించారు. అంతకు ముందు మహాత్మా జ్యోతి బా పూలే జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలి : జేఏసీ

విశాలాంధ్ర-పాడేరు: రాష్ట్ర ప్రభుత్వ గిరిజన వ్యతిరేక విధానాలను బోయ వాల్మీకి బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలు చేరుస్తూ చేసిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ నేటినుండి నిరసన కార్యక్రమాలు జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతుందని జిల్లా జేఏసీ కన్వీనర్ రామారావు దొర ప్రకటనలో పేర్కొన్నారు. ఒక రోజు నిరసన దీక్షలను విజయవంతం చేయండి,స్వార్థ రాజకీయాలకు ఆదివాసులను బలిచేస్తున్నారు. ఆదివాసీ జెఏసి జిల్లా కన్వీనర్ రామారావు దొర పిలుపులో బోయ వాల్మీకి, బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ... ఏప్రిల్ 14 న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అంబేద్కర్ విగ్రహాల వద్ద ఒక రోజు నిరసన దీక్ష కార్యక్రమాలు నిర్వహించి తమ వ్యతిరేకతను ప్రభుత్వానికి తెలియజేయాలని ఆదివాసీ జెఏసి జిల్లా కన్వీనర్ రామారావు దొర పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు చేపట్టనున్న ఈ దీక్ష శిబిరాలు పాడేరు రెవెన్యూ డివిజన్ పరిధిలో పాడేరు, చింతపల్లి, అరుకులోయ ప్రధాన కేంద్రాలలో పూర్తిస్థాయి దీక్షలు నిర్వహించాలని మిగతా మండలాలకు ఆయా ప్రాంతాల పరిస్థితులకు అనుగుణంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రామారావు దొర కోరారు. ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మాణాన్ని వెనక్కి తీసుకోవాలని దొర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గంగరాజు, గాంగులయ్య,సుమన్ బుడిదే, ప్రభాకర్,తతిధితరులు పాల్గొన్నారు.

నిజాయితీగా ఉపాధి పనులు చేపట్టాలి

విశాలాంధ్ర-కే కోటపాడు : పేద ప్రజలకు గ్రామీణ ఉపాధి హామీ పనులు ఎంతో ఉపయోగపడుతున్నాయని స్థానిక ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో 14వ సామాజిక తనిఖీ ప్రజావేదిక లో మాట్లాడారు. గ్రామాల్లో చెరువులు కాలువలు రోడ్లు తదితర పనులు ఉపాధి నిధులతో పూర్తవుతున్నాయి అన్నారు. అధికారులు నిజాయితీగా పనులు చేపట్టి పేద ప్రజలకు ఉపయోగపడాలని అన్నారు. 2021-22 సంవత్సరానికి 716 పనులు చేపట్టి రూ.9. 5 0 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు డ్వామా అడిషనల్ పి డి రోజా రాణి తెలిపారు. సామాజిక తనిఖీల్లో కొద్దికొద్దిగా మస్తర్ల తేడాలు ఉన్నందున , ప్రతి తేడాకు 500 రూపాయలు అపరాధ రుసుము విధించామన్నారు. ఇటువంటి తప్పులు జరగకుండా ఇకపై పనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు అనురాధ, విజిలెన్స్ అధికారి సిహెచ్ నిర్మలాదేవి, క్లస్టర్ ఏపీ డి శ్రీనివాసరావు, ఎంపీడీవో శచిదేవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

ఆదివాసీ గ్రామాలపై ఏరియల్ బాంబింగ్ సిగ్గుచేటు

- మైనింగ్ కోసమే ఆదివాసీలపై దాడులు

-భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్

విశాలాంధ్ర-చింతూరు: మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో ఆదివాసీ గ్రామాలపై కేంద్రబలగాలు ఏరియల్ బాంబింగ్‌కు పాల్పడటం సిగ్గుచేటని భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం మీడియాకు ఓ ప్రకటనను విడుదల చేశారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా నాయకత్వంలోని మనువాద బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ ప్రహార్‌ను మొదలు పెట్టి ఐదు సంవత్సరాలు కావస్తుందని, ఈ ఐదు సంవత్సరాలలో చత్తీస్‌ఘడ్ లోని బస్తర్ ప్రాంతంలో అనేక దాడులకు పాల్పడిరద న్నారు. మావోయిస్టు పార్టీ నాయకత్వంలోని ప్రజలు, పీఎల్జీఏ బలగాలు ఈ దాడులను తిప్పికొడుతూ గట్టి సమాధానం ఇస్తూ వస్తున్నాయని చెప్పారు. ఈ ఏడాది జనవరి 11న పార్టీ నాయకుడు, గెరిల్లా యోధుడు ఇడ్మాను అంతమొందించే లక్ష్యంతో డ్రోన్ దాడికి దిగారని అన్నారు. ఇడ్మా హతం అని మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలు చంకలు గుద్దుకున్నాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం తన పలుకు బడిని ఉపయోగించి మీడియాలో గట్టిగా ప్రచారం చేసిందని, ప్రజలు పార్టీకి అండగా ఉన్నంత కాలం ఏ పోలీసులు.. ఏ ప్రభుత్వం తమ పార్టీని ఏమి చేయలేరని ఆయన హెచ్చరించారు. ఇలాంటి దాడులను పార్టీ నాయకత్వంలోని పీఎల్ జీ ఏ ధీటుగా ఎదుర్కొని, గట్టిగా బుద్ధి చెప్పిందన్నారు. 2023 జనవరి దాడి ఇంకా మర్చిపోకముందే ఏప్రిల్ 7న మళ్లీ తెల్లవారు జామునుంచే ఏరియల్ బాంబింగ్ చేశారన్నారు. దక్షిణ బస్తర్లోని పామేడ్ ప్రాంతంలోని భట్టిగూడ, కావురట్ట, మీనగట్ట, జబ్బగట్ట గ్రామాలలో, పొలాలు, గడ్డివాము లు, అడవులు, పర్వతాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్లు, హెలి కాప్టర్లు ఉదయం 6:00 గంటల నుంచి భీకర బాంబు దాడులు, కాల్పులు జరిపాయని వెల్లడించారు. ప్రస్తుతం బస్తర్ ప్రాంతంలో ఇప్పపూలు, ఇప్ప గింజల కోసం ప్రజలు ఎక్కువగా అడవులు, తమ పంట పొలాల్లో పగలు, రాత్రి అక్కడే గడుపుతారని, ఈ దాడులతో సామన్య ప్రజానీకం, ఆదివాసీలు భయంతో బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నారని తెలిపారు. ఇందుకోసం దండకారణ్యమంతా డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా ఆకాశం నుంచి, భూమి నుంచి ఇన్ ఫార్మర్ల ద్వారా వైమానిక దాడులకు సన్నాహాలు జరుగుతున్నాయని వివరించారు. ఇక్కడి నీరు-అడవి- భూమి, వనరులను లాక్కోవాలని, స్వదేశీ, విదేశీ బడా పెట్టుబడిదారులకు అప్పగించాలని ప్రధాని మోడీ, హెూం మంత్రి అమిత్ షా పెట్టుబడిదారులు, బహుల జాతీ కంపనీలతో చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలపై రాజ్యాంగ విరుద్ధమైన గాలింపులను, బాంబు దాడులను తీవ్రంగా ఖండిరచాలని ఆయన పిలుపునిచ్చారు.

సంక్షేమ సారధి జగన్ : టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: ప్రజా సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజారంజక పాలను అందిస్తున్నారని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లాల కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం లోని 34 వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన గడపగడపకు జగనే మా భవిష్యత్తు కార్యక్రమానికి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైయస్ జగన్ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సంద ర్భంగా టీటీడీ చైర్మెన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడంతో పాటూ , రాష్ట్ర ప్రజల సంకేమం, అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని అదనంగా అనేక సంకేమ పథకాలను ప్రవేశపెట్టిన ప్రజాపక్షపాతి వైయస్ జగన్ అని కొనియాడారు. విద్య వైద్య రంగాల్లో చారి త్రాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత జగన్మో హన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు ఆలోచ నలకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన ఉందనడంలో ఏమాత్రం సందేహం లేదన్నారు. కార్యక్రమంలో స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, స్టేట్ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, మహిళా కో ఆర్డినేటర్ గరికిన గౌరీ, ద్రోణంరాజు శ్రీవాత్సవ, శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం, జీవీఎంసీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, జేసిఎస్ ఇంచార్జ్ లు, స్టేట్ & జిల్లా సీనియర్ నాయకులు, సచివాలయం కన్వీ నర్స్, వాలంటీర్స్, గృహశారదులు, అధిక సంఖ్య లో ప్రజలు హాజరయ్యారు.

కృష్ణా జిల్లా కలెక్టర్ గా రాజబాబు నియామకంపై హర్షం

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : జీవీఎంసీ కమిషనర్ గా పనిచేసి కృష్ణ జిల్లా కలెక్టర్ గా పదోన్నతి పై విశాఖలో జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. పదోన్నతి పొంది బదిలీ అయిన పి. రాజబాబు (ఐ ఏ ఎస్) ని మంగళవారం సాయంత్రం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏపీడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు ఆర్. రామచంద్రరావు. (సాక్షి టీవీ బ్యూరో) పి. రామకృష్ణ (విశాలాంధ్ర బ్యూరో) కే చంద్రమోహన్, రవాడ సీతారాం, ఏఎస్ఐ శివ తదితరులు పాల్గొని అభినందనలు తెలియ జేశారు. విశాఖ నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు రాజాబాబు చేపట్టారని ఈ సందర్భంగా కొనియాడారు. కృష్ణాజిల్లా కలెక్టర్ గా పదోన్నతి పొందడం అభినందనీయమని, మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఈ సందర్భంగా జర్నలిస్టుల సంఘాల నేతలు రాజాబాబును అభినందించారు.

రాజబాబును అభినందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: జీవీఎంసీ కమిషనర్ గా పనిచేసి పదోన్నతి పై కృష్ణా జిల్లా కలెక్టర్ గా బదిలీ వెళుతున్న పి రాజాబాబు ను జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు మంగళవారం సాయంత్రం ఆయన క్యాంపు కార్యాలయంలో అభినందనలు తెలియజేశారు. నగర ప్రణాళిక విభాగంలో ఎంతో కృషి చేసి, తమకు నిత్యం వెన్నంటి ఉండి నగర అభివృద్ధిలో భాగస్వామ్యం రాజబాబు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఈ సందర్భంగా ప్రణాళిక విభాగం అధికారులు హర్షం వ్యక్తం చేశారు. చీఫ్ సిటీ ప్లానర్ బి. సురేష్ కుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్లు సంజీవ్ రత్నకుమార్, నరేంద్ర నాథ్ రెడ్డి, ఏసీపీ లు కే వెంకటేశ్వరరావు, ఐవీ రమణమూర్తి, అరుణ వల్లి, దావల శ్రీనివాస్, టీపీఎస్ శ్రీలక్ష్మి, తేజ, తదితరులు పాల్గొని మెమెంటో ను అందజేశారు.

గజపతినగరం లో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా నిరోధించాలి

తహశీల్దారు, పోలీస్ స్టేషన్ ను చుట్టుముట్టిన మహిళలు, గ్రామస్థులు

విశాలాంధ్ర-చోడవరం: మండలంలోని గజపతి నగరం గుండా ప్రవహిస్తున్న శారదా నదిలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా అరికట్టవలసిందిగా మహిళలు, గ్రామస్థులు మంగళవారం తహశీల్దారు కార్యాలయం, పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. రాత్రి పగలు తేడా లేకుండా గ్రామంలోని రామ కోవెల, వీధుల్లో ఎడ్ల బళ్లతో ఇసుక అక్రమ రవాణా చేస్తూ మహిళలు, చిన్న పిల్లలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని తెలిపారు. గ్రామస్తులు, పెద్దల సమక్షంలో ఇసుక అక్రమ రవాణాదారులకు ఎన్ని సార్లు చెప్పినను వారు లక్ష్యపెట్టకుండా, మీ ఇష్టం వచ్చిన పని చేసుకోండి అని మొండికేస్తున్నారు అని తెలిపారు. నదుల్లో ఇసుక తవ్వకాలు కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోయి త్రాగు, సాగు నీటి బోర్లు పనిచేయడం లేదన్నారు. పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అని తెలిపారు. దీంతో 100 కు ఫిర్యాదు చేసామన్నారు. తక్షణమే తహశీల్దారు, సర్కిల్ సి.ఐ, ఇతర భూగర్భ శాఖ ఉన్నతాధి కారులు తగిన చర్యలు తీసుకుని, ఇసుకాసురులు నుండి గ్రామాన్ని, ప్రజలను కాపాడాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏ.రామకృష్ణ, పి.పూర్ణ, ఏ.సీతావెంకట రత్నం, పి.సత్యవతి, ధనలక్ష్మి, ఏ.నాగమణి, వై. కోటేశ్వరి, బి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వై వి సుబ్బారెడ్డి కి వినతి

విశాలాంధ్ర -పాయకరావుపేట: పాయకరావుపేట ప్రధాన రహ దారి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వైసిపి ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి స్థానిక వైసీపీ నాయ కులు కోరారు. విశాఖలో వై వి సుబ్బారెడ్డిని కలిసి పాయకరావుపేట ప్రధాన రహదారి నిధులు మంజూరు, రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు కోర్టుకు వెళ్లడం, కోర్టు ఇచ్చినతీర్పు స్థానిక నాయకులు వైవి సుబ్బారెడ్డికి వివరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి లంకా సూర్యనారాయణ, వైసీపీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబురావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పల్లెల మణికంత స్వామి, కో ఆప్షన్ సభ్యులు కాదా రామకృష్ణ, ఇసరపు తాతారావు, అశోక చక్రవర్తి, నీలాపు చిరంజీవి రెడ్డి, గోసల రమణ, ధనిశెట్టి బుజ్జి, కేసనకుర్తి సత్తిబాబు, వేమగిరి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయులు జ్యోతిరావు పూలే వాడవాడలా జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్ : మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి చిట్టిబాబు, బొంది కాశీ విశ్వనాథ్, పల్లా విలియం కేరి, సూరా సుబ్రహ్మణ్యం, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, జూరెడ్డి ప్రసాద్, మలిపెద్ది వెంకటరమణ, గుల్లా నాగరాజు, వేములపూడి అప్పారావు, చిరుకూరి పేర్రాజు తదితరులు పాల్గొన్నారు.



చింతూరు: చింతూరులో ఘనంగా జ్యోతిరావు పూలే 197 వ జయంతి వేడుకలు. విశాలాంధ్ర. (చింతూరు.). చింతూరులో జ్యోతిరావు పూలే 197 వ జయంతిని స్థానిక సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఘనంగా నిర్వహించారు. వార్డెన్ యం.తాతాజీ రావు , అనుచూచిత్ జాతి నాయకులు కృప కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూలే పటానికి ముందుగా వార్డెన్ తాతాజీ రావు, టీచర్ సామ్యూల్, అనుచుచిత్ జాతి నాయకులు చదలవాడ కృప కుమార్ పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆనాడు పూలే లాంటి ఎందరో మహానుభావుల పోరాటాల కారణంగానే నేడు మనం సమాన హక్కులు పొంది స్వేచ్ఛగా జీవిస్తున్నా మని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

చోడవరం : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకుని చోడవరం శాఖా గ్రంథాలయం లో మంగళ వారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం అధికారిని జి.తిరుమల కుమారి మాట్లాడుతూ భారతదేశం లో ఉన్న కుల నిబంధనలకు వ్యతిరేకంగా ఉద్యమానికి నాయకత్వం వహించారు. అతను బ్రాహ్మణులకు ఆధిపత్యనికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. మరియు రైతులు మరియు ఇతర తక్కువ కులాల ప్రజల హక్కుల కోసం పోరాడారు. మహాత్మా జ్యోతిబా పూలే భారతదేశం లో మహిళ విద్య కు మార్గదర్శకుడు అని, తన జీవితాంతం బాలికల విద్య కోసం పోరాడారని తెలిపారు.కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు, విశ్రాంత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: స్థానిక గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ప్రముఖ సంఘ సంస్కర్త జ్యోతి రావ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు, ప్రిన్సిపాల్ సత్యవేణి విద్యార్థులు ఉపాధ్యా యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జ్యోతిరావ్ పూలే అంటరానితనం, మహిలొద్ధరణ, అణగారిన కులాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని ,బాలికల విద్యకోసం మొదటి పాఠశాలను ప్రారంభించదని తెలిపారు,ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కోటఉరట్ల: సంఘసంస్కర్త, అభ్యుదయ వాది, మహిళల అభివృద్ధి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మండలంలో తెలుగు తమ్ముళ్లు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల తెదేపా అధ్యక్షుడు జానకి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో మండల ప్రధాన కేంద్రంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కోటవురట్ల ఎంపీటీసీ పీవీ సూర్యరావు, తెదేపా అనకాపల్లి జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి సుంకర బాబ్జి, మండల తెలుగు యువత అధ్యక్షులు తిరుమలరావు, కోటవురట్ల టౌన్ పార్టీ ప్రెసిడెంట్ కసిరెడ్డి ఏసు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కోటి, మేకల గోవిందు,రాజు, నాగేశ్వరరావు, తంగేటి శ్రీను, రమణ తెదేపా నాయకులు పాల్గొన్నారు.

చింతూరు: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం మరియు యన్ యస్ యస్ విభాగాల ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే జన్మ దినోత్సవం ఘనంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్నమాణిక్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలుత జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కార్యక్రమం ను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పూలే దంపతులు చేసిన కృషి ఆనాటి కాలంలో సమాజంలో మార్పు తీసుకువచ్చింది అన్నారు.పూలే దంపతుల కృషి వలననే మహిళల్లో విద్యాబ్యాసన సాధ్యం అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి వెంకటరావు, యన్ యస్ యస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి. హారతి కె. శకుంతల, వై పద్మ,కె శైలజ, యం నాగమోహన్ రావు, కె.శ్రీదేవి సి హెచ్. రాజబాబు, కె. శ్రీలక్ష్మి,నునే రమేష్, పి. గౌతమి, జి. సాయికుమార్, మౌనిక,ఏడుకొండలు, వై. ఇమ్మానుయేలు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

హుకుంపేట: కుల నిర్మూలన పోరాటాల పితామహుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకను మండలంలోని గూడ బాలికల పాఠశాలలో పారా సంస్థ ప్రతినిధి టీ క్రిష్ణ రావు అద్వఆర్యంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ బ్రాహ్మ ణిజంలోని మనువాద గ్రంథాలను, శాస్త్రాలలోని లొసుగులను కనిపెట్టి వాటి అసలు రూపం నిగ్గు తేల్చిన సాంఘిక విప్లవ మూర్తిఅన్నారు. నాటి అగ్రకుల రాజ్యంపై అలుపెరగని పోరాటం చేసిన సామాజిక పోరాట యోధుడు, బడుగు బలహీన వర్గాలకు విద్య నేర్పించిన విద్యాప్రధాతనీ,, మానవ హక్కుల కోసం నిరంతరం పనిచేసిన నిజమైన మహాత్ముడుఅని కొనియా డారు.1888 మే 11న ప్రత్యేకంగా ఆయనకు మహాత్మా అని పిలిచేవారని తెలియ జేశారు, ఈదేశంలోని ప్రతిఒక్కరూ సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే అయన అసాయసాధనకు నిజమైన నివాళి అన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మల్కాపురం : జ్యోతిబాపూలే గొప్ప సంఘసంస్కర్త అని, విప్లవ కారుడు అని ప్రముఖ రచయిత న్యాయవాది జి.కె. వి.రాజు అన్నారు. స్థానిక మల్కాపురంలోని ప్రకాష్ నగర్ శాఖా గ్రంథాలయంలో జ్యోతిబాపూలే జయంతి ఉత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళా భ్యుదయానికి, సామాజిక శ్రేయస్సుకు పూలే ఎంతగానో కృషి చేశారన్నారు. గౌరవ అతిథి జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సతీసహగమనం, అంటరానితనం, బాల్యవివాహాలు, నిరక్షరాస్యత మొదలైన సామాజిక దురాచారాలపై ఆయన అలుపెరగని పోరాటం చేశారన్నారు. ప్రత్యేక అతిథులు ప్రముఖ రచయిత కె.సత్తిరాజు, కార్మిక నాయకులు వి.సత్యా నందం, జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి పాల్గొని మాట్లాడారు. సమావేశానికి గ్రంథాలయాధికారి అజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. సమావేశంలో స్థానిక పాఠశాలల విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. అంతకుముందు జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి అంతా అంజలి ఘటించారు.

భీమిలి: మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా మండలంలో ఘనంగా నివాళు లర్పించారు. మీడియా సమా వేశంలో మాట్లాడిన ఉత్తరాంధ్ర పొలిటికల్ జె.ఎ.సి కన్వీనర్ గొర్లె శ్రీనివాస నాయుడు, కార్యదర్శి లోగిస గణేష్ ,అట్టడుగు వర్గాల ఆరాధ్య దైవం బడుగు బలహీన వర్గాలకు స్ఫూర్తిని అందించిన మహనీయులు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త, సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే మహిళలు అట్టడుగువర్గాల ఆత్మగౌరవ పోరాటానికి విద్యనే ఆయుధంగా అందించిన పూలే మహాశయుని ఆశయసాధనకి కృషి చేయడం మనందరి బాధ్యత మహాత్మా జోతిబా గొప్ప సాంఘీక విప్లవకారుడు. హిందూ సమాజంలో శతాబ్దాలుగా నిస్సహాయులుగా పడి ఉన్నవారి కోసం జీవితమంతా శ్రమించిన త్యాగశీలి జోతిబా. అట్టడుగు వర్గాల ప్రజల గురించి, దీనదశలో ఉన్న రైతుల గురించి, కార్మికుల గురించి, నిస్సహాయస్థితిలో ఉన్న స్త్రీల గురించి ఆలోచించి వారి హక్కులకై పోరాడి వారికి స్వేచ్ఛ స్వతంత్రం కల్పించిన మహనీయుడు ఆయన మామూలు బడిపిల్లలకు చదువు చెప్పిన ఉపాధ్యాయుడే కాదు. సమాజానికే చదువు చెప్పిన మహానుభావుడు. స్త్రీలు రైతులు, కార్మికులు ,శూద్రులు, అతిశూద్రులు వంటి వర్గాల గురించి వారి ఆర్థిక, సామాజిక పరిస్థితుల గురించి ఆలోచించి, ఆందోళన జరిపారన్నారు. కార్యక్రమం లో కన్వీనర్ ఉత్తరాంధ్ర పొలిటికల్ జె.ఎ.సి గొర్లె శ్రీనివాస నాయుడు, విశాఖపట్నం గౌరవ అధ్యక్షులు కామన వెంకట సుబ్బారావు, విశాఖ జిల్లా అధ్యక్షుడు పల్లా రమణ యాదవ్, కార్యదర్శులు, లోగిస గణేష్,గోపి కళ్యాణం ,రణమ్మ మరియు బిసి కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాగల ఐదు రోజులలో ఉమ్మడి విశాఖ జిల్లాల్లో వేడి వాతావరణం

మరింత వేడిగా వాతావరణం

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: రాగల ఐదు రోజులలో ఉమ్మడి విశాఖ జిల్లాలో వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉందని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం అనకాపల్లి అసోసియేట్ డైరెక్టర్ అఫ్ రీసెర్చ్ డా. పి.వి.కె. జగన్నాథరావు తెలిపారు. గరిష్ట ఉష్ణోగ్రతలు 33.8 నుండి 34.8 డిగ్రీ సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రతలు 27.2 నుండి 27.6 డిగ్రీ సెల్సియస్ ఉండవచ్చని తెలిపారు. గాలిలో తేమ ఉదయం 58-64%, మధ్యాహ్నం 64-70% ఉండవచ్చన్నారు. గాలి గంటకు 5-8 కి.మీ. వేగంతో వేయవచ్చని తెలిపారు. చెఱకు లో పీక పురుగు నివారణకు ట్రైకోగ్రామా ఖిలోనిస్ గ్రుడ్డు పరాన్న జీవిని ఎకరాకు 20,000 చొప్పున (1 కార్డు) చెరకు నాటిన 30 రోజుల నుండి 7-10 రోజుల వ్యవధిలో 4-6 సార్లు విడుదల చేయాలి లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మీ.లీ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారిచేయాలనీ. చెఱకు పంటకు ఆరు రోజులకొకసారి నీరు పెట్టాలన్నారు. మొక్కజొన్న పంట గింజ పాలు పోసుకొనే దశలో ఉంది కనుక నీటి తడులను ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు, నువ్వు పంటలో రసం పీల్చు పురుగు ఆశించె అవకాశం ఉన్నందున డైమిథోయేట్ ఏ 2 మీ.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ ఏ 0.25 మీ.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసి నివారించ వచ్చని తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలు ఉండే అవకాశం ఉన్నందున పశువులను కోళ్లను నీడగా ఉండే ప్రదేశం లో కట్టుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డా.కె.వి. రమణమూర్తి, డా. ఎం.బి.జి.ఎస్. కుమారి, డా. ఆర్.సరిత, డా. సి.హెచ్. రామలక్ష్మి, డా. పి.వి. పద్మావతి ,డా. అలివేణి పాల్గున్నారు.

14 న అంబేద్కర్ విగ్రహాల రాష్ట్రవ్యాప్త నిరసన దీక్షలు

విశాలాంధ్ర-ఎటపాక : బోయ వాల్మీకి, బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ... ఏప్రిల్ 14 న ఉదయం 10 గంటల నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల వద్ద ఒక రోజు నిరసన దీక్ష కార్యక్రమాలు నిర్వహించి తమ వ్యతిరేకతను ప్రభుత్వానికి తెలియజేయాలని ఏపి ఆదివాసీ జెఏసి రాష్ట్ర కమిటి చైర్మన్ సున్నం వెంకటరమణ దొర, రాష్ట్ర వైస్ చైర్మన్లు మొట్టడం రాజబాబు, మొడియం శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు. ఆయా ప్రాంతాల స్థానిక పరిస్థితులకు అనుగుణంగా జిల్లా/ప్రాంతీయ కమిటీలు తమ కార్యక్రమాలు రూపొందించుకోవలసిందిగా సూచించినట్టు ఆదివాసీ జెఏసి రాష్ట్ర కమిటి తెలిపిందనీ, అలాగే ఈ నెల 16 న ఆదివారం విశాఖపట్నంలో గిరిజన భవనం నందు జెఏసి రాష్ట్ర కమిటి సమావేశం జరగనున్నదని, ఆ సమావేశంలో కార్యాచరణ ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాల ఉధృతం చేయనున్నట్టు సున్నం వెంకటరమణ దొర తెలిపారు.

లోడగలవానిపాలెం పంచాయితీలో గడపగడపకు...

విశాలాంధ్ర-ఆనందపురం: లోడగల వానిపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాజీ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావుకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కోలాటంలో పిల్లలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముత్తం శెట్టి మాట్లాడుతూ ముందుగా పంచాయతీలో ఉన్న ప్రజలను జగన్మోహన్ రెడ్డి పథకాలు లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి చేరుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆశాదీపం అని ఆయన ప్రవేశపెట్టిన అనేక పథకాలు వలన ప్రజలు 100% సుఖశాంతులతో ఉన్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు . కార్యక్రమంలో, తాసిల్దార్ లోకవరపు రామారావు, ఎంపీడీవో అడప లవరాజు, ఇంచార్జ్ ముత్తం శెట్టి మహేష్, మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం, వైస్ ఎంపీపీ పాండ్రంగి శ్రీను, బొట్ట ధనలక్ష్మి రామకృష్ణ,సర్పంచ్ లోడగల రాజేశ్వరి, మాజీ సర్పంచ్ లోడగల రమణ, రౌతు వెంకట్రావు, పాండ్రంగి అప్పారావు,బంటుబిల్లి మణిశంకర్ నాయుడు, షినగం దామోదర్ రావు ,మహంతి శివాజీ , హౌసింగ్ ఎఈ లోకనాథం, ఎఓ సంధ్యా రత్నప్రభ, కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు సిబ్బంది గ్రామస్తులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

గురుకులంలో ఐదో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-కొయ్యూరు : కొయ్యూరు ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి (ఇంగ్లీష్ మీడియం) లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ గనివాడ శ్రీనివాసరావు తెలిపారు. ఐదవ తరగతిలో 80 సీట్లు ఖాళీలు ఉండగా 60 సీట్లు ఎస్టి విద్యార్థులకు 10 ఎస్సీ 2 ఓసి, బీసీలకు 4 సీట్లు ఏఈక్యూ లకు 2, గిరిజన వికలాంగ విద్యార్థులకు 2 సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం లక్ష రూపాయలకు మించిన వారు అర్హులన్నారు. అలాగే 6 7 8 9 తరగతిలో బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆసక్తిగల అర్హులైన విద్యార్థులు ఈ నెల 30లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు www.apgurukulam.gov.in కి వెబ్ సైట్ లో సంప్రదించగలరని ప్రిన్సిపల్ శ్రీనివాసరావు సూచించారు.

పట్ట పగలు మూడు ఇళ్లలో చోరీ



విశాలాంధ్ర-కే కోటపాడు : మండల కేంద్రం కే కోటపాడు లో మంగళవారం పక్క పక్కనే ఉన్న మూడిళ్లలో చోరీ జరిగింది. ఏ కోడూరు వెళ్లే తారు రోడ్డు పక్కన ఉన్న చల్లా రామునాయుడు కు చెందిన ఎనిమిది తులాలు బంగారు నగలు , 1,90,000 రూపాయల నగదు , చల్లా వెంకట సత్యం కు చెందిన 50 వేల రూపాయలు , అలాగే చల్లా నారాయణమ్మ ఇంటిలో 2వేల రూపాయలు దుండగులు చోరీ చేశారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఇళ్లలో తెలిసిన వారే ఈ చోరీకి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. గత మూడు సంవత్సరాల క్రితం చల్లా వెంకటసత్యం ఇంటిలో ఇదే తరహాలో చోరీ జరిగింది. అప్పట్లో 70 వేల రూపాయలు దుండగులు ఎత్తుకెళ్లిన ఇప్పటివరకు ఆచూకీ తెలియ రాలేదు. మంగళవారం ఉదయం అందరూ పొలం పనులకు వెళ్లడంతో ఇదే అదునుగా భావించి వరుస చోరీలు చేశారు. చల్లా రామునాయుడు ఇంటిపై ఇల్లు నిర్మించుకునే నిమిత్తం డబ్బులు సిద్ధం చేసుకుని బీరువాలో ఉంచానని , వాటితోపాటు ఎనిమిది తులాల బంగారు ఆభరణాలను కూడా ఎత్తుకెళ్లారని రామునాయుడు భార్య దేవుడమ్మ పోలీసుల వద్ద లబోదిబోమంది. ధనుంజయ్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనకాపల్లి నుండి క్రైమ్ సిబ్బంది క్లూస్ టీం సంఘటనా స్థలానికి వచ్చి వేలిముద్రలు సేకరించారు.

ఏజెన్సీ లో ఫుడ్ కమిటీ చైర్మెన్ విస్తృత పర్యటన



విశాలాంధ్ర-దేవీపట్నం: రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మెన్ సిహెచ్.విజయప్రతాప్ రెడ్డి రంపచోడవరం డివిజన్ ఏజెన్సీ ప్రాంతంలో మంగళవారం వివిధ ప్రాంతాలలో విస్తృత పర్యటన చేశారు. ఉదయం రంపచోడవరం మండలం రంప గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ను గిరిజన ప్రైమరీ స్కూల్ ను సందర్శించారు. అనంతరం రంపచోడవరం మండలంలోని గాంధీ నగరం అంగన్వాడీ కేంద్రం ను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ఎంత మంది చిన్నారులు సెంటర్ కు వస్తున్నారు. ఎంత మంది బాలింతలకు ప్రతిరోజూ ఆహార పదార్థాలు పెడుతున్నారు. అని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వ పాఠశాలలలో. ఆహార పదార్థాలు. ప్రతి పేదవారికి నిత్యవసర వస్తువులు సకాలంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యలక్ష్మి. సివిల్ సప్లై డిప్యూటీ డైరెక్టర్ పి సురేష్ .జిల్లా సివిల్ సప్లై అధికారి ఆర్. శివ ప్రసాద్, జిసిసి డివిజనల్ మేనేజర్ జి పార్వతీశ్వరరావు. గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజ్. డిఎం సివిల్ సప్లై గణేష్ కుమార్. సిడిపివోలు పాల్గొన్నారు.

ఉరుములు మెరుపులతో భారీ వర్షం

విశాలాంధ్ర - మారేడుమిల్లి: గత కొంత కాలంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవ్వ ఎండ వేడి తట్టుకోలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మండలంలో మంగళవారం మధ్యాహ్నం ఒకసారి గా వాతావరణం చల్లబడి ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలకు వెళ్లే రహదారులలో రోడ్డు గడ్డంగా భారీ వృక్షాలు నెలకొరిగాయి. మారేడుమిల్లి మండలం నుండి వేటుకూరు వెళ్లే రహదారి మధ్యలో భారీ వర్షానికి రోడ్డు పక్కన ఉన్న భారీ వృక్షం ఒక్కసారిగా నేలకొరిగింది. సుమారు మూడు గంటల పాటు రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. అటువైపుగా వెళ్తున్న గిరిజనులు అందరూ కలిసి భారీ వృక్షాన్ని మిషన్ సహాయంతో కట్ చేసి రోడ్డు అడ్డంగా వృక్షాన్ని తీసివేయడం జరిగింది. తదనంతరం రాకపోకలకు సుగమయం అయింది.

విధులు బహిష్కరించి నిరసనకు దిగిన న్యాయవాదులు

విశాలాంధ్ర - చోడవరం : ఢిల్లీలో ఇటీవల న్యాయవాది హత్యకు నిరసనగా చోడవరం న్యాయవాదులు మంగళ వారం విధులు బహిష్కరించి ఆందోళనకు దిగారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డేవిడ్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ కు అసెంబ్లీలో బిల్లు పెట్టి రక్షణ కల్పించవలసిందిగా నినాదాలు చేసి కోరారు ఒక కేసు గురించి వాదించినప్పుడు సాక్షా సాక్షాలు ద్వారా వాదించడం జరుగుతుందని, అంతే తప్ప వ్యక్తిగతంగా ఏమి ఉండదని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు ఎం సింహాచలం నాయుడు ఆర్ ఎస్ పి నాయుడు జి కృష్ణవేణి కే నలిని బి రాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా విధులు బహిష్కరిస్తున్నామని తెలిపారు.

సమస్యలపై రాష్ట్ర కార్యదర్శిని కలిసిన మాడుగుల విలేకరులు

విశాలాంధ్ర - విమాడుగుల: ఇటీవల నూతనంగా ఏర్పడిన మాడుగుల ఏపీడబ్ల్యుజేఎఫ్ యూనియన్ సభ్యులు మంగళవారం గాజువాక ఎస్బిటి హోటల్లో ఏపీడబ్ల్యు జేఎఫ్ జాతీయ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువా తో సన్మానం చేశారు. అనంతరం తమ యూనియన్ యొక్క యొక్క సమస్యలు వివరించారు .గంట్ల శ్రీను బాబు మాట్లాడుతు మీకు ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొందరు సీనియర్ జర్నలిస్టును కలవడం జరిగింది.

ఇంటింటి సర్వే

విశాలాంధ్ర-వి. ఆర్. పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ పాడేరు వారి ఆదేశాల మేరకు మండలంలోని ప్రయారిటీ హాబిటేషన్ గా గ్రామాలుగా గుర్తించబడిన రామవరప్పాడు అడవి వెంకన్న గూడెం చింతరేవుపల్లి పత్తిపాక గుండు గూడెం రాజుపేట కాలనీ వడ్డిగూడెం ధర్మ తాళ్ల గూడెం వి ఆర్ పురం నందు ఈనెల 15వ తేదీ నుండి నివాస గృహములు ఇతర కట్టడములు చెట్లు గురించి సర్వే బృందాలు ఇంటింటికి వచ్చి తిరిగి సర్వే నిర్వహించేదరని స్థానిక తహసీల్దార్ ఎన్. శ్రీధర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు సర్వే బృందాల యందు రెవెన్యూ అధికారులు పంచాయతీ కార్యదర్శి ఇంజనీరింగ్ అసిస్టెంట్ విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ ఫారెస్ట్ బీట్ అధికారులు ఆర్ అండ్ బి హౌసింగ్ అధికారులు పాల్గొనేదరని, సదరు సర్వే బృందాలకు సర్వే సమయమునందు అందుబాటులో ఉండి సంబంధిత రికార్డులు ఇంటి పన్ను రసీదు ఆధార్ కార్డు రేషన్ కార్డు ఇతర డాక్యుమెంట్స్ దాఖలు చేసి సర్వే రికార్డుల యందు నమోదు చేసుకొనుటకు సహకరించాలన్నారు.

వైకాపా ఆధ్వర్యంలో జగనన్నే మా నమ్మకం

విశాలాంధ్ర-కూనవరం: వైకాపా ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ గడప గడపకు మా నమ్మకం మా భవిష్యత్తు నువ్వే జగన్ కార్యక్రమాన్ని వైసిపి కార్యకర్తలు విజయవంతం చేశారు ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటిముందుకే ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం అవినీతికి అవకతవకలకు తావు లేకుండా అందుతుందని సంబంధిత స్టిక్కర్లను అంటించారు మంగళవారం ఆవుల మరియదాసు నేతృత్వంలో కూనవరం జగ్గవరం చూచిరేవుల గూడెం టేకులబోరు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో కార్యకర్తలు ప్రజల నుంచి అనుహ్యా స్పందన లభించింది. కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు దీకొండ లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ పై తెలంగాణా ప్రకటన హర్షణీయం

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ సిహెచ్. నరసింగరావు

విశాలాంధ్ర-విశాఖ: ముఖ్యమంత్రి జగన్‌కి చిత్తశుద్ధి ఉంటే విశాఖ స్టీల్ కి ముడి సరుకు, మూలధనానికి వెయ్యికోట్లు వెంటనే కేటాయించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ సిహెచ్. నరసింగరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ భారీ పరిశ్రమనైనా కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరిస్తామంటే ఆ రాష్ట్ర ప్రభుత్వమే పరిశ్రమను కొనాలని అన్నారు. సింగరేణిని కేంద్రం ప్రైవేటీకరిస్తామంటే తెలంగాణా ప్రభుత్వమే సింగరేణిని కొంటామని ప్రకటించడంతో బిజెపి కేంద్ర ప్రభుత్వం తోకముడిచిందన్నారు. విశాఖ స్టీల్‌ను కూడా తెలంగాణా ప్రభుత్వమే కొంటామని ప్రకటించడం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు వంటిదని విమర్శించారు. కేరళలో హిందుస్థాన్ ప్రింటర్స్‌తో సహా రాష్ట్రంలోని ఏ కేంద్ర ప్రభుత్వ పరిశ్రమైన అమ్ముతామని ప్రకటిస్తే కేరళ రాష్ట్ర ప్రభుత్వమే కొనాలని నిర్ణయించిందని తెలిపారు. హిందూస్థాన్ ప్రింటర్స్‌ని కొని కేరళ రాష్ట్ర పభుత్వమే లాభాలతో నడిపిస్తున్నదని చెప్పారు. తమిళనాడులోని సేలం స్టీల్‌ప్లాంట్, నైవేలీ లిగ్నైట్‌లను అమ్మనున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, తమిళ నాడు రాష్ట్ర ప్రభుత్వం ఆ పరిశ్రమలను తామే కొంటామని ప్రకటించిందని తెలిపారు. దానితో సేలం స్టీల్, నైవేలీ లిగ్నైట్‌ల అమ్మకాలు ఆగిపోయాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బిజెపితో లాలూచీ పడి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కొంటామని నేటికీ ప్రకటించలేదన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ని పూర్తి సామర్థ్యంతో నడవకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోకాలడ్డుతోందని అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ముడి ఖనిజం, మూలధనం సమకూర్చడానికి ఆసక్తి ఉన్న వారి కోసం యాజమాన్యం మార్చి 27న నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. విలేకరుల సమావేశంలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్, సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్షులు కె.ఎం.శ్రీనివాసరావు, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి (సిఐటియు) యు.రామస్వామి పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ గోపిరాజు నిరాధారమైన ఆరోపణలు ఖండించాలి

జడ్పిటిసి సుంకర గిరిబాబు

విశాలాంధ్ర-పద్మనాభం: మండలంలో మంగళవారం వైసిపి పార్టీ కార్యాలయం వద్ద పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సుంకర గిరిబాబు మాట్లాడుతూ గత నెల రోజులుగా మాజీ ఎంపీపీ గోపిరాజు నిరాధారమైన ఆరోపణలు చేస్తూ కిరాయి మనుషుల ద్వారా మండలంలోని లేనిపోని అలజడులు సృష్టిస్తూ ల్యాండ్ పులింగ్ వ్యవహారంలో మాపై, మన ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు పై, పార్టీపై లేనిపోని విధంగా నిందలు వేసారని అన్నారు. సోమవారం కలెక్టర్ ఆర్డిఓ భాస్కర్ రెడ్డి మండలంలోని ల్యాండ్ పోలింగ్ జరిగిన రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో ఏ ఒక్క రైతు కూడా మాపై ఎటువంటి అభియోగం మోపలేదని అన్నారు. కేవలం స్వార్థపూరితమైన కక్షపూరితమైన కుట్రతో పార్టీని భ్రష్టు పట్టించే విధంగా ఎక్స్ ఎంపీపీ గోపి రాజు వ్యవహరించారని అన్నారు .సోమవారం ఆర్డిఓ భాస్కర్ రెడ్డి ల్యాండ్ పోలింగ్ రైతులతో సమావేశం జరిపి ఇక్కడ ఎటువంటి అక్రమాలు పాల్పడలేదని నిర్ధారించారు. ఆ విషయం ఈరోజు ఎలక్ట్రానిక్ మీడియాలోనూ పత్రికల్లోనూ రావడం జరిగిందని కేవలం ఇది వ్యక్తిగత కక్షతోటే మాజీ ఎంపీపీ గోపిరాజు ఈ ఆరోపణలన్నీ చేస్తున్నారని అన్నారు పార్టీలో ఉంటూ స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావును కూడా కొన్ని సందర్భాల్లో గోపిరాజు ఇబ్బంది పెట్టారని అన్నారు. స్థానిక ఎంపీపీ కె రాంబాబు మాట్లాడుతూ గత నెల రోజులుగా స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు జెడ్పిటిసి గిరిబాబును స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావును రాజకీయంగా ఎదుర్కోలేక కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తూ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. విశాఖ కలెక్టర్ కి ల్యాండ్ పోలింగ్ అక్రమాలపై వారు చేసిన ఫిర్యాదుకు ఆర్డిఓ ఆదేశించగా ఆర్డీవో పబ్లిక్ మీటింగ్ పెట్టి కంప్లైంట్ పెట్టిన వ్యక్తి పైడ్రాజు అనే వ్యక్తిని అడగగా పైడిరాజు నేను ఎటువంటి కంప్లైంట్ పెట్టలేదని నాకు ఆ కంప్లైంట్ గురించి తెలియదని అన్నారు. తర్వాత మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు మాట్లాడుతూ పార్టీలో ఉంటూ పార్టీని భ్రష్టు పట్టించే విధంగా ప్రవర్తిస్తున్న మాజీ ఎంపీపీ గోపిరాజుపై తగు చర్యలు అధిష్టానాన్ని స్థానిక ఎమ్మెల్యే సలహా మేరకు తీసుకుంటామని అన్నారు .గోపిరాజు గత నెల రోజులుగా గొర్రెపాటి ఎర్రి బాబును గంధవరం సర్పంచ్ మురళి రాజును స్థానిక జడ్పిటిసి గిరిబాబును టార్గెట్ చేసి అమాయకమైన రైతులను రెచ్చగొట్టి మరి కొంతమంది కిరాయి మనుషులతో లేనిపోని విధంగా అలజడులు సృష్టిస్తున్నారని అన్నారు గతం కంటే వైఎస్ఆర్సిపి పార్టీ ఈ మండలంలో చాలా పురోగతిని సాధించిందని అది చూసి ఓర్వలేకే ఇలాంటి కుట్రలన్నీ పన్నుతున్నారని అన్నారు ఏది ఏమైనా అధిష్టానము మరియు స్థానిక ఎమ్మెల్యే సలహా మేరకు గోపిరాజుపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

సురక్షిత ఆర్కిటిక్ 2023 వ్యాయామ పరిశోధనలు పూర్తి

విశాలాంధ్ర-విశాఖ సిటీ: సేఫ్ ఆర్కిటిక్ 2023 ప్రయోగాత్మక పరిశోధన వ్యాయామాలు రష్యాలోని ఆర్కిటిక్ జోన్‌లోని తొమ్మిది ప్రాంతాలలో ఏప్రిల్ 6-7 తేదీలలో జరిగాయి. 2021-2023లో ఆర్కిటిక్ కౌన్సిల్‌కు రష్యా అధ్యక్షత వహించడంలో భాగంగా ఈ వ్యాయామాలు జరిగాయి. రష్యన్ ఫార్ ఈస్ట్ మరియు ఆర్కిటిక్ అభివృద్ధి మంత్రిత్వ శాఖ మద్దతుతో పౌర రక్షణ, అత్యవసర పరిస్థితులు మరియు ప్రకృతి వైపరీత్యాల పరిణామాల తొలగింపు ఎమెరికాం కోసం రష్యన్ మంత్రిత్వ శాఖ సమన్వయం చేశారు. రోస్‌కాంగ్రెస్ ఫౌండేషన్ ఛైర్మన్‌షిప్ ఈవెంట్‌లను నిర్వహిస్తుంది. యునిఫైడ్ స్టేట్ సిస్టమ్ ఆఫ్ ప్రివెన్షన్ అండ్ రెస్పాన్స్ టు ఎమర్జెన్సీకి చెందిన గ్రూప్‌లో 3,500 కంటే ఎక్కువ నిపుణులు వ్యాయామాల సమయంలో 650 యూనిట్ల పరికరాలు ఉన్నాయి. రెండు రోజుల ఆచరణాత్మక శిక్షణలో, రక్షకులు 110 ప్రయోగాత్మక పరిశోధన పనులను పూర్తి చేసారు మరియు గాలి నుండి, నీరు, భూగర్భం మరియు భూమిపై సహాయం అందించడానికి ఆచరణాత్మక చర్యలను కూడా చేపట్టారు. సౌదీ అరేబియా, సెర్బియా మరియు ఇరాన్‌తో సహా 16 విదేశీ రాష్ట్రాల ప్రతినిధులు రష్యా రక్షకుల చర్యలను గమనించారు. 20 కంటే ఎక్కువ ఫెడరల్ ఎగ్జిక్యూటివ్ బాడీలు, పది వ్యాపారాలు మరియు రెండు రాష్ట్ర సంస్థల ప్రతినిధులు ప్రయోగాత్మక పరిశోధన వ్యాయామాలలో పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ మోదకొండమ్మ ఘటాల పండుగ

విశాలాంధ్ర - వి మాడుగుల : మండల కేంద్రమైన మాడుగులలో మంగళవారం శ్రీ మోదమాంబ కాలనీలో గ్రామదేవత శ్రీ మోదకొండమ్మ వారి ఘటాల పండుగను ఘనంగా నిర్వహించారు. కాలనీకి చెందిన సుమారు 300 మంది మహిళలు తలపై అమ్మవారి ఘటనలను ధరించి మంగళ వాయిద్యం ఊరేగింపుగా మొదట అమ్మవారి దేవాలయం చేరుకుని ఘటములను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ముత్యాల నాయుడు, మాడుగుల ఎంపిపి రామ ధర్మజ, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సమాన గౌరవం కల్పించాలి

విశాలాంధ్ర - నర్సీపట్నం: సమాజంలో మహిళలకు సమాన గౌరవం కల్పించాలని తాపత్రయపడిన వ్యక్తుల్లో మొదటి స్థానం జ్యోతిరావు పూలే కే చెందుతుందని నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె తన నివాసంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఆయన 197 వ జయంతి సందర్భంగా పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత కల్పించడంలో తాను కూడా ఈ ప్రభుత్వం లో పనిచేస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

జగనన్న తోనే రాష్ట్ర అభివృద్ధి



విశాలాంధ్ర-కోటవురట్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. మంగళవారం లింగాపురం గ్రామంలో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం పథకాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంటింటికి జగన్మోహన్ రెడ్డి చిత్రపటం స్టిక్కర్లను అంటించారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలపాలని ప్రజలను కోరారు. లింగాపురం సెంటర్లో పంచాయతీ నిధులతో నిర్మించిన దుకాణాల భవన సముదాయాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, వైస్ ఎంపీపీ దత్తుడు సీతాబాబు రాజు, వైసీపీ సీనియర్ నాయకులు కిషోర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

గిరిజన నాయకుల పై 151 బైండోవర్ కేసు నమోదు



విశాలాంధ్ర - మారేడుమిల్లి: మంగళవారం రంపచోడవరం లో ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం లో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొననున్న నేపథ్యంలో గిరిజన నాయకులు గిరిజనులు ఎమ్మెల్యేను అడ్డుకుంటారేమోనని అనుమానంతో పోలీసులు ముందస్తు చర్యలో భాగంగా మండలం లోని గిరిజన సంఘం నాయకులు మరియు జేఏసీ నాయకులు ఈతపల్లి సిరిమల్లి రెడ్డి, పల్లాల రాజకుమార్ రెడ్డి, కర్రీ సన్యాసిరెడ్డి, ఆవుల ధర్మారెడ్డి, రేవుల జానకి రెడ్డి, ఈ ఐదుగురిని పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం జరిగింది. సోమవారం నాడు మండలంలో అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొని ఎమ్మెల్యే పర్యటనలు అడ్డుకోవడం జరిగింది ఈ నేపథ్యంలో ముఖ్యమైన గిరిజన నాయకులను సెక్షన్ 151 బైండోవర్ కేసు పెట్టి సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టి సెల్ఫ్ బెయిల్ ఇవ్వడం జరిగింది.

జ్ఞాపకాలను గుర్తుచేసేవాడే ఫొటోగ్రాఫర్

విశాలాంధ్ర-అచ్యుతాపురం: జ్ఞాపకాలను గుర్తుచేసేవాడే ఫోటోగ్రాఫర్ అని అచ్యుతాపురం ఎస్ఐ సన్యాశినాయుడు అన్నారు. మంగళవారం కొండకర్ల ఆవకు సమీపంలో అచ్యుతాపురం ఫోటోగ్రాఫర్ల నూతన కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రకృతి అందాలను, చిరునవ్వుల జ్ఞాపకాలను గుర్తుచేసేది ఫోటో మాత్రమేనని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం, గాజువాక, అనకాపల్లి, యలమంచిలి, చోడవరం ఫోటోగ్రాఫర్ల అధ్యక్షులు హాజరై ఫోటోగ్రాఫర్ల సమస్యలపై వారి అమూల్యమైన సూచనలు సలహాలు తెలిపారు. అచ్యుతాపురం నూతన అధ్యక్షునిగా దుడ్డి మహాలక్ష్మినాయుడుగా పదవి చేపట్టారు. గౌరవ అధ్యక్షునిగా ధర్మిరెడ్డి చిరంజీవి, ఉపాధ్యక్షులు త్రినాథ్, కార్యదర్శి కళ్యాణ్, సహాయ కోశాధికారి అప్పారావు, కోశాధికారి డ్రీమ్స్ రాజు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం మండల ఫోటో & వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి అర్ధనగ్న ప్రదర్శన

విశాలాంధ్ర-అచ్యుతాపురం: రుసిల్ డెకార్ కార్మికుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం మొండివైఖరి నసించాలని కార్మికులు అర్ధనఘ్నంగా నిరసన తెలిపారు. సమస్యలు త్వరతగతిన పరిష్కారం చేయాలంటూ సిటూ జిల్లా ఉపాధ్యక్షులు రొంగలి రాము, కార్మికులు అర్ధనఘ్నంగా నిరసన తెలిపారు. ముఠా కార్మికులకు పాత రేట్లు ఇవ్వాలన్నారు. పరిశ్రమల నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం 75 శాతం ఉపాధి కల్పిస్తామని చేసిన చట్టాన్ని అమలులోకి తీసుకురావాలన్నారు. కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించి పారిశ్రామిక శాంతి నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్పలనాయుడు, వెంకన్న, రమణ, సత్తిబాబు, సత్యనారాయణ, సూరిబాబు, నిర్వాసిత కార్మికులు పాల్గొన్నారు..

జాతీయస్థాయి కుస్తీ పోటీలకు కొయ్యూరు విద్యార్థులు

రాష్ట్రస్థాయి పోటీల్లో పది బంగారు పతకాలు కైవసం





విశాలాంధ్ర-కొయ్యూరు: రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో కొయ్యూరు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పది బంగారు పతకాలు సాధించారు. ఈనెల 8 9 10 తేదీల్లో చిత్తూరులో జరిగిన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు కొయ్యూరు కుస్తీ శిక్షణా కేంద్రం నుండి 15 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. జూనియర్ సబ్ జూనియర్ విభాగాల్లో పదిమంది విద్యార్థులు బంగారు పథకాలు సాధించగా ఇద్దరు సిల్వర్ ముగ్గురు కాంస్య పథకాలను సాధించి జిల్లాకు పథకాల పంట పండించారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు ఈనెల 16 17 18 తేదీలలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పిడి అంబటి నూకరాజు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శిక్షకుడు అంబటి నూకరాజును ఏటిడబ్ల్యూఓ క్రాంతి కుమార్ ఎంఈఓ బోడం నాయుడు, పాఠశాల హెచ్ఎం మూర్తి తదితరులు అభినందించారు.

హైడ్రో ప్రాజెక్ట్ మాకు వద్దు : ఇంచార్జ్ పివిజి కుమార్

విశాలాంధ్ర-అనంతగిరి : ఈరోజు మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పివిజి కుమార్ ఆధ్వర్యంలో అనంతగిరి మండలం, రేగుల పాలెం గ్రామంలో ఉలవలగరువుని తన బృందంతో కలిసి సందర్శించడం జరిగింది. అందులో భాగంగా నియోజకవర్గ ఇన్చార్జ్ కుమార్ మాట్లాడుతూ రైవాడ నీరు రైవాడ రైతులకే ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. అదాని గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీకి 1,000 మెగావాట్ల హైడ్రో ప్రాజెక్టు అనంతగిరి మండలం, రేగులపాలెం గ్రామంలో, ఉలవలగరువులో 1000 మెగావాట్ల ప్రాజెక్ట్ పెట్టడంలో అంతర్యం ఏంటి అని ప్రశ్నించారు? దీనిలో ఎన్ని వందల కోట్లు తీసుకున్నారో ? మీరు అక్కడ ప్రాజెక్టు పెట్టడం వల్ల సుమారు 1/2 టీఎంసీ ఆవిరి అయిన నీరు తీసుకుంటామని షరతులతో ఈ ప్రాజెక్టు తీసుకుంటారని తెలుస్తుంది. మరి మీరు 1/2 టీఎంసీ పేరుతో, 1 టీఎంసీ తీసుకుంటారో , లేదంటే ఇంకా ఎక్కువ తీసుకుంటారో ఎవరికి తెలుసు. దాని వలన రైవాడ రిజర్వాయర్ కి వచ్చే నీరు తగ్గిపోతుంది కదా? రైతులకు నష్టం జరుగుతుంది కదా, ఒప్పందం ప్రకారం ఇంకా అదనంగా ఇవ్వవలసిన 6,000 ఎకరాలకి వేపాడ, కే కోటపాడు మండలాలకి కనీసం ఒక్క చుక్కనీరు కూడా ఇవ్వలేదు. అదే చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చినప్పటికీ 10,000 మెగావాట్లు ఉన్న విద్యుత్తు ని 20,000 మెగావాట్లుకీ పెంచి 24లి7 ప్రజలకి అందిస్తూ జగన్ ప్రభుత్వం వచ్చినప్పటికీ అప్పజెప్పారు. కానీ ఈ ప్రభుత్వం ప్రజలకి కనీసం కరెంటు ఇవ్వడంలో కూడా విఫలం అయింది. రైతుల పక్షపాతిని అని గొప్పలు చెప్పుకుంటున్న వైయస్సార్ నాయకులు రైతులను నట్టేట ముంచటానికి ఇలాంటి అడ్డగోలు ప్రాజెక్టులు తీసుకువస్తున్నారని ఇంచార్జ్ పివిజి కుమార్ అన్నారు. ప్రాజెక్టుని వెనకకు తీసుకోకపోతే రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం అని హెచ్చరించారు. ఈ ప్రాజెక్టును మాకు వద్దు అని మద్దతుగా ఇంచార్జ్ పివిజి కుమార్, నాయకులతో, స్థానిక రైతులు, గ్రామస్తులతో కలిసి హైడ్రో ప్రాజెక్టు నిర్మిస్తామన్న స్థలం దగ్గర నీటిలో కూర్చొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతల పాత్రు నాయుడు, నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ అధ్యక్షుడు జూరెడ్డి రాము, అనకాపల్లి జిల్లా పార్టీ ఉపధ్యక్షుడు చల్లా నానాజీ,యూనిట్ ఇంఛార్జి వెంకన్న దొర, నియోజకవర్గం బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమర బాబురావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బండారు రామారావు, రైతు సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ కడిమి నాగేశ్వరరావు, రెడ్డి శ్రీనివాసరావు,రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతా సాంబమూర్తి, తమదానా ప్రసాద్, బాబ్జి, స్థానికులు పెదకోట మాజీ సర్పంచ్ జంప్రంగి దేముడు, పినకోట ఎంపీటీసీ జాకేరు అప్పల కొండ, సింహాచలం, ఈశ్వరరావు, ఆనంద్, చామంతుల బాలు, తామరబ్బ చిన్న, శంకర్, త్రిమూర్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సంస్కరణల పితామహుడు మహాత్మా జ్యోతిరావు పూలే

స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు

విశాలాంధ్ర-పెందుర్తి : సామాజిక సంస్కరణల పితామహుడుగా మహాత్మా జ్యోతిరావు పూలే చిరస్థాయిగా నిలిచిపోతారని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు అన్నారు. పూలే 197వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వేంకటరావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ దేశం అనే దేహానికి బహుజనులు ప్రాణం, రక్తనాళాలు వంటి వారని ఎలుగెత్తి చాటిన మహనీయులు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారుడుగా, సంఘ సేవకుడిగా పూలే సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. 1877 లో కరువు కాలంలో పేద పిల్లల కోసం ఆహార కేంద్రాలు ప్రారంభించడంతో పాటు వ్యవసాయ రంగం అభివృద్ధి కొరకు విద్యను భాగస్వామ్యం చేసిన మొట్టమొదటి వ్యక్తి మహాత్మా జ్యోతి రావు పూలే అన్నారు. మనిషి బానిసగా మారిన రోజే అతనిలో సద్గుణాలు సగం నశిస్తాయన్న గ్రీకు మహాకవి హోమర్ స్ఫూర్తితో బహుజనుల సంక్షేమం కోసం పూలే జీవితాంతం పోరాడినట్లు వేంకటరావు తెలిపారు. ఆయన అడుగుజాడలలో నడవాలని యువతకు పిలుపునిచ్చారు.